నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
02.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**గ్రామీ అవార్డుకు నామినేట్**

చిరుధాన్యాలపై 'అబండెన్స్ ఇన్ మిల్లెట్స్' పాటను రచించి, ప్రదర్శించిన ముంబయికి చెందిన ఇండియన్-అమెరికన్ గాయని, గేయ రచయిత ఫాల్గుణీ షా, ఆమె భర్త గౌరవ్ షా ప్రపంచ ప్రఖ్యాత గ్రామీ అవార్డుకు నామినేట్ అయ్యారని నవంబర్ 11న వెల్లడించారు. 2023ను ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ మిల్లెట్స్‌గా ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. దీన్ని ప్రాచుర్యంలోకి తీసుకొచ్చేందుకు ఈ పాటను రూపొందించారు.

nipuna
Every Wednesday Free Supplement
13 డిసెంబర్ 2023
పేజీలు 8

# జనాభా గణన స్వాతంత్ర్యం తర్వాత ఎన్నిసార్లు నిర్వహించారు?

## జనాభా




1. కింది వాటిని పరిశీలించండి.
ఎ. ప్రపంచ జనాభా 2022, నవంబర్ 15న 800 కోట్లుగా నమోదయ్యింది
బి. యూఎన్ నివేదిక ప్రకారం 2023 నాటికి అత్యధిక జనాభా గల మొదటి దేశం భారత్
పై వాటిలో సరైనవి ఏవి?
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

2. సోషియో ఎకనామిక్ ఔట్‌లుక్-2022 ప్రకారం 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలోని కింది జిల్లాల్లో లింగ నిష్పత్తి తక్కువగా ఉంది. ఆ జిల్లాలను లింగ నిష్పత్తి ప్రకారం అవరోహణా క్రమంలో అమర్చండి.
ఎ. హైదరాబాద్ బి. వనపర్తి
సి. జోగులాంబ గద్వాల డి. రంగారెడ్డి
ఇ. మేడ్చల్ ఎఫ్. సంగారెడ్డి
1) ఎ, ఇ, డి, బి, సి, ఎఫ్
2) ఇ, ఎ, డి, ఎఫ్, బి, సి
3) డి, ఎ, ఇ, బి, ఎఫ్, సి
4) సి, ఎఫ్, బి, ఇ, ఎ, డి

3. 2018-20లో భారతదేశంలో, తెలంగాణ రాష్ట్రంలో మాతృ మరణాల రేటు ఎంత?
1) 97, 43 2) 97, 49
3) 95, 43 4) 90, 40

4. కింది వ్యాఖ్యలను చదవండి.
ఎ. సెన్సస్ యాక్ట్ (జనాభా గణాంకాల చట్టం)-1948 ప్రకారం జనాభా లెక్కల సేకరణ జరుగుతుంది
బి. జనాభా గణాంకాలను ప్రతి 10 సంవత్సరాలకొకసారి లెక్కిస్తారు
సి. ఆధునిక భారతదేశంలో 2011లో జరిపిన జనాభా గణాంకాలు 11వ సెన్సెస్‌గా పరిగణిస్తున్నారు
పై వాటిలో సరైనవి ఏవి?
1) ఎ, సి 2) బి, సి
3) ఎ, బి 4) ఎ, బి, సి

5. కింది వాటిని పరిశీలించండి.
ఎ. ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవంగా పాటిస్తున్నారు
బి. 1921ని ఇండియాలో 'గ్రేట్ డివైడింగ్ ఇయర్' అని పేర్కొంటారు
సి. ఫాదర్ ఆఫ్ డెమోగ్రఫీ అని థామస్ రాబర్ట్ మాల్తస్‌ను పిలుస్తారు
పై వాటిలో సరైనవి ఏవి?
1) ఎ, సి 2) బి, సి
3) ఎ, బి 4) ఎ, బి, సి

6. 2011 జనాభా లెక్కల ప్రకారం కింది వాటిని జతపర్చండి.
ఎ. అరుణాచల్ ప్రదేశ్ 1. అత్యల్ప జనాభా సాంద్రత
బి. హిమాచల్‌ప్రదేశ్ 2. అత్యల్ప పట్టణ జనాభా శాతం
సి. గోవా 3. అన్ని రాష్ట్రాల్లో కంటే అత్యధిక పట్టణ జనాభా శాతం
1) ఎ-1, బి-2, సి-3
2) ఎ-2, బి-1, సి-3
3) ఎ-1, బి-3, సి-2
4) ఎ-3, బి-2, సి-1

7. 2011 జనాభా లెక్కల ప్రకారం కింది రాష్ట్రాలను అత్యధిక అక్షరాస్యత రేటు నుంచి అత్యల్ప అక్షరాస్యత రేటు క్రమంలో అమర్చండి.
ఎ. మిజోరం బి. రాజస్థాన్
సి. అసోం డి. బీహార్
1) ఎ, బి, సి, డి 2) ఎ, సి, బి, డి
3) బి, ఎ, సి, డి 4) బి, సి, ఎ, డి

8. 2011 జనాభా లెక్కల ప్రకారం కింది ఏ రాష్ట్రం పిల్లల నిష్పత్తి సరిగ్గా జతపరచలేదు?
1) కేరళ- 964
2) అరుణాచల్‌ప్రదేశ్- 972
3) హర్యానా- 834
4) హిమాచల్‌ప్రదేశ్- 957

9. 2011 జనాభా లెక్కల ప్రకారం కింది రాష్ట్రాలు/ యూటీలను వాటి అక్షరాస్యత రేటు అత్యల్పం నుంచి అత్యధిక స్థాయిలో అమర్చండి.
ఎ. కేరళ బి. లక్షద్వీప్ సి. మిజోరం
1) ఎ, బి, సి 2) బి, ఎ, సి
3) బి, సి, ఎ 4) సి, బి, ఎ

10. కింది వాటిలో 2011 జనాభా గణాంకాల ప్రకారం అత్యధిక, అత్యల్ప లింగ నిష్పత్తులు నమోదు చేసిన రాష్ట్రాలు ఏవి?
1) కేరళ, ఉత్తరప్రదేశ్
2) తమిళనాడు, ఛత్తీస్‌గఢ్
3) కేరళ, హర్యానా
4) కేరళ, బీహార్

11. 2011 జనాభా లెక్కల ప్రకారం కింది రాష్ట్రాలు, ఆ రాష్ట్రాల్లో పిల్లలు (0-6 సంవత్సరాల వయస్సు) లింగ నిష్పత్తిలో జతపర్చండి.
ఎ. హర్యానా 1. 941
బి. రాజస్థాన్ 2. 888
సి. అరుణాచల్‌ప్రదేశ్ 3. 834
డి. ఒడిశా 4. 972
1) ఎ-4, బి-1, సి-3, డి-2
2) ఎ-1, బి-4, సి-2, డి-3
3) ఎ-2, బి-3, సి-1, డి-4
4) ఎ-3, బి-2, సి-4, డి-1

12. దేశంలో 2011లో సేకరించిన జనాభా గణాంకాలు కింది వాటిలో ఏది?
1) 13వ జనాభా గణాంకాలు
2) 12వ జనాభా గణాంకాలు
3) 14వ జనాభా గణాంకాలు
4) 15వ జనాభా గణాంకాలు

13. జనాభా గణన స్వాతంత్ర్యం తర్వాత ఎన్నిసార్లు నిర్వహించారు?
1) 7 2) 6 3) 5 4) 8

14. భారతదేశ జనాభా లక్షణాలు?
ఎ. పెద్ద పరిమాణం, నిరంతర వృద్ధి
బి. గ్రామీణ జనాభా ప్రాబల్యం
సి. వేగంగా తరుగుతున్న జనాభా సాంద్రత
డి. మహిళలకు ప్రతికూలమైన లైంగిక నిష్పత్తి కూర్పు
1) బి, సి, డి 2) బి, సి
3) ఎ, బి 4) ఎ, బి, డి

15. ఆహార పదార్థాల సరఫరా కంటే జనాభా వేగంగా పెరగడం వల్ల ఏర్పడే అసమతౌల్యం వల్ల అధిక జనాభా సమస్య ఏర్పడితే జరిగే పరిణామాన్ని ఏమంటారు?
1) జనాభా విస్ఫోటనం
2) జనాభా ప్రత్యామ్నాయత
3) జనాభా క్షీణత
4) నిలకడగల జనాభా

16. సమగ్ర కుటుంబ సర్వే-2014 అంశాల్లో సరైనవి గుర్తించండి.
ఎ. ఈ సర్వేను తెలంగాణ రాష్ట్రంలో 2014, ఆగస్ట్ 19న నిర్వహించారు
బి. ఈ సర్వే ప్రకారం అత్యధిక జనాభా గల జిల్లా- రంగారెడ్డి
సి. ఈ సర్వే ప్రకారం తక్కువ జనాభా గల జిల్లా- నిజామాబాద్
డి. ఈ సర్వే ద్వారా గ్రామీణ, పట్టణాలకు సంబంధించిన సంపూర్ణ సమాచారం సేకరించారు
1) ఎ, డి 2) బి, డి
3) బి, సి, డి 4) అన్నీ సరైనవే

17. తెలంగాణ రాష్ట్రంలో కింది జిల్లాల్లో షెడ్యూల్ కులాల జనాభా ఆధారంగా అవరోహణ క్రమంలో అమర్చండి.
ఎ. మంచిర్యాల
బి. జయశంకర్ భూపాలపల్లి
సి. నాగర్‌కర్నూలు
1) ఎ, బి, సి 2) బి, సి, ఎ
3) సి, బి, ఎ 4) బి, ఎ, సి

18. తెలంగాణ రాష్ట్రంలో కింది జిల్లాల్లో షెడ్యూల్ తెగల జనాభా ఆధారంగా అవరోహణా క్రమంలో అమర్చండి.
ఎ. కొత్తగూడెం బి. మహబూబ్‌నగర్
సి. ఆదిలాబాద్
1) ఎ, బి, సి 2) బి, ఎ, సి
3) సి, బి, ఎ 4) బి, సి, ఎ

19. జనాభా లెక్కల ప్రకారం మార్జినల్ వర్కర్ నిర్వచనం?
1) కనీసం 183 రోజులు పని లభించిన వ్యక్తి
2) 183 రోజుల కంటే తక్కువ పని లభించిన వ్యక్తి
3) బలహీన వర్గాలకు చెందిన వ్యక్తి
4) మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద వంద రోజులు ఉపాధి పొందే వ్యక్తి

20. కింది అంశాలను పరిశీలించండి.
ఎ. ప్రస్తుతం భారతదేశపు రిజిస్ట్రార్ జనరల్, సెన్సస్ కమిషనర్- మృత్యుంజయ కుమార్ నారాయణ
బి. జనాభా గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని 'డెమోగ్రఫీ' అని అంటారు
సి. డెమోగ్రఫీ అనే పదం లాటిన్ భాషా పదాల నుంచి ఏర్పడింది
పై వాటిలో సరైనవి ఏవి?
1) ఎ, బి 2) ఎ, సి
3) బి, సి 4) పైవన్నీ సరైనవే

21. తెలంగాణ దశాబ్ద జనాభా పెరుగుదల రేటు ఏ దశాబ్దం నుంచి నిరంతరంగా తగ్గుతూ వస్తుంది?
1) 1991-2001 2) 2001-11
3) 1971-81 4) 1981-91

22. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో అత్యల్ప అక్షరాస్యత శాతం ఉన్న రాష్ట్రం?
1) తెలంగాణ 2) మధ్యప్రదేశ్
3) బీహార్ 4) ఛత్తీస్‌గఢ్

23. భారత జనాభా పెరుగుదల రేటు ఏ దశాబ్దం నుంచి వరుసగా తగ్గుతూ వస్తుంది?
1) 1971-81 2) 1981-91
3) 1991-2001 4) 2001-11

24. వయస్సు దృష్ట్యా శిశు జనాభా అంటే?
1) 0-4 సంవత్సరాలు
2) 0-6 సంవత్సరాలు
3) 0-5 సంవత్సరాలు
4) 0-9 సంవత్సరాలు

25. 2011 ప్రకారం తెలంగాణ గ్రామీణ జనాభా, పట్టణ జనాభా శాతం వరుసగా ఎంత?
1) 62,8 శాతం, 37.2 శాతం
2) 61.3 శాతం, 38.7 శాతం
3) 64.3 శాతం, 35.7 శాతం
4) 65 శాతం, 35 శాతం

26. 2020లో వయోజనుల్లో అక్షరాస్యత, విద్యను ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన పథకం పేరు?
1) రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్
2) విద్యాహక్కు చట్టం
3) పఢ్నా లిఖ్నా అభియాన్
4) సర్వశిక్షా అభియాన్

27. భారత ప్రభుత్వం ప్రారంభించిన శ్రేష్ఠ పథకానికి సంబంధించి కింది ప్రకటనల్లో సరైనవి?
ఎ. ఇది లక్ష్య ప్రాంతాల్లోని ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు రెసిడెన్షియల్ విద్య కోసం ఏర్పరచిన ఒక పథకం
బి. ఈ పథకాన్ని 2022, జూన్‌లో కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ ప్రారంభించింది
సి. షెడ్యూల్ కులాల సంఘంలోని అట్టడుగు ఆదాయ వర్గానికి చెందిన విద్యార్థులు, శ్రేష్ఠ జాతీయ ప్రవేశ పరీక్ష ద్వారా ఈ పథకం ప్రయోజనాలను పొందవచ్చు
1) ఎ, సి 2) బి, సి
3) సి 4) ఎ, బి, సి

28. కింది పథకాలను ప్రారంభించిన సంవత్సరం ఆధారంగా కాలక్రమానుసారం అమర్చండి.
ఎ. ప్రధానమంత్రి ఆవాస్ యోజన
బి. ప్రధానమంత్రి స్ట్రీట్ వెండర్స్ ఆత్మనిర్భర్ నిధి
సి. దీన్ దయాళ్ అంత్యోదయ యోజన-నేషనల్ రూరల్ లైవ్లీహుడ్స్ మిషన్
డి. ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన
1) డి, సి, బి, ఎ 2) ఎ, డి, సి, బి
3) ఎ, సి, డి, బి 4) సి, డి, ఎ, బి

29. భారత ఆర్థిక వ్యవస్థకు సంబంధించి శిశు, కిశోర్, తరుణ్ పదాలు ఏ పథకానికి సంబంధించినవి?
1) ప్రధానమంత్రి ముద్రా యోజన
2) అటల్ పెన్షన్ యోజన
3) ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన
4) స్టాండప్ ఇండియా పథకం

30. భారత ప్రభుత్వం ప్రారంభించిన 'ఒకే దేశం, ఒకే ఎరువు' పథకానికి సంబంధించి కింది వాటిలో ఏది సరైనవి?
ఎ. ఈ పథకాన్ని కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ అమలు చేస్తుంది
బి. ఈ పథకం ఎరువుల రాయితీ పథకం కింద ఎరువుల కోసం ఒకే బ్రాండ్, లోగోను అందిస్తుంది
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

31. 2011 జనాభా లెక్కల ప్రకారం కింది రాష్ట్రాలను అత్యధిక అక్షరాస్యత రేటు నుంచి అత్యల్ప అక్షరాస్యత రేటు క్రమంలో అమర్చండి.
ఎ. మిజోరం బి. రాజస్థాన్
సి. అసోం డి. బీహార్
1) ఎ, బి, సి, డి 2) ఎ, సి, బి, డి
3) బి, ఎ, సి, డి 4) బి, సి, ఎ, డి

32. భారతదేశంలో 1921 జనాభా లెక్కల్లో జనాభా తగ్గిపోవడానికి గల కారణం?
1) మొదటి ప్రపంచ యుద్ధం
2) కరువు 3) ఇన్‌ఫ్లుయెంజా
4) బ్రిటిష్ పరిపాలన కారణంగా

33. 2011 జనాభా లెక్కల ప్రకారం స్త్రీ పురుష అక్షరాస్యతల మధ్య తేడా ఎంత?
1) 21.59 శాతం 2) 16.68 శాతం
3) 24.84 శాతం 4) 26.62 శాతం

34. కింది వాటిలో సరైనవి గుర్తించండి?
ఎ. భారతదేశంలో 2011 జనాభా వృద్ధి రేటు- 17.64 శాతం
బి. తెలంగాణ రాష్ట్రంలో 2011 జనాభా వృద్ధి రేటు- 13.6 శాతం
సి. దేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం దశాబ్ది వృద్ధి రేటు ఎక్కువగా ఉన్న రాష్ట్రం- మేఘాలయ
డి. దేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం దశాబ్ది వృద్ధి రేటు తక్కువగా ఉన్న రాష్ట్రం- నాగాలాండ్
1) బి, డి 2) బి, సి, డి
3) ఎ, సి, డి 4) అన్నీ సరైనవే

35. కుటుంబ నియంత్రణను ప్రవేశ పెట్టిన తొలి దేశం?
1) చైనా 2) భారత్
3) బ్రెజిల్ 4) అమెరికా

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-3, | 2-3, | 3-1, | 4-3, |
| 5-4, | 6-1, | 7-2, | 8-4, |
| 9-4, | 10-3, | 11-4, | 12-4, |
| 13-1, | 14-4, | 15-1, | 16-4, |
| 17-1, | 18-2, | 19-2, | 20-4, |
| 21-1, | 22-3, | 23-1, | 24-2, |
| 25-2, | 26-3, | 27-1, | 28-4, |
| 29-1, | 30-2, | 31-2, | 32-3, |
| 33-2, | 34-4, | 35-2. | |

**పన్నాల శ్రవణ్ కుమార్**
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

